FORMAT C-1

(For candidate to publish in Newspapers, TV)

Declaration about Criminal Cases

(As per the judgment dated 25th September, 2018 of Hon'ble Supreme Court in W.P. (Civil) No. 53 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name & address of Candidate : **ATHRAM SAKKU**

Name of Political Party : **BHARAT RASTRA SAMITHI**

(Independent Candidates should write "Independent" here)

Name of Election : **LOK SABHA**

Name of Constituency : **01- ADILABAD**

I **ATHRAM SAKKU** (Name of Candidate), a Candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents:

Sl. No	Pending Criminal Cases			Details about cases of conviction for criminal offences	
	Name of Court	Case No. and Status of Case	Section (S) of Acts concerned and brief description of offence(s)	Name of Court & date (s) of order(s)	Description of offence(s) & Punishment imposed
1.	PRL., JFCM, ASIFABAD	Cr.No.159/2018 (Pending)	153-A, 427 IPC	PRL., JFCM, ASIFABAD	Not Applicable
2.	JFCM, UTNOOR	Cr.No.269/2017 (Pending)	147,148,120(B),427, 395,436 R/W 149 IPC	JFCM, UTNOOR	Not Applicable
3.	JFCM, UTNOOR	Cr.No.112/2017 (Pending)	147,148,120(B),427, R/W 149 IPC	JFCM, UTNOOR	Not Applicable
4.	JFCM, UTNOOR	Cr.No.261/2017 (Pending)	395, 398, 120(B), 188 IPC	JFCM, UTNOOR	Not Applicable
5.	JFCM, UTNOOR	Cr.No.260/2017 (Pending)	395, 398,427,188, 120(B)	JFCM, UTNOOR	Not Applicable
6.	JFCM, UTNOOR	Cr.No.259/2017 (Pending)	427, 120(b),188	JFCM, UTNOOR	Not Applicable
7.	JFCM, UTNOOR	Cr.No.258/2017 (Pending)	448, 427, 120(b), 188	JFCM, UTNOOR	Not Applicable
8.	JFCM, UTNOOR	Cr.No.257/2017 (Pending)	395, 398, 120(B), 188 IPC	JFCM, UTNOOR	Not Applicable
9.	JFCM, UTNOOR	Cr.No.256/2017 (Pending)	395, 398, 120(B), 188 IPC	JFCM, UTNOOR	Not Applicable
10	JFCM, UTNOOR	Cr.No.255/2017 (Pending)	443, 120(B),427, 188 IPC	JFCM, UTNOOR	Not Applicable
11	JFCM, UTNOOR	Cr.No.254/2017 (Pending)	448, 427, 120(b), 188	JFCM, UTNOOR	Not Applicable
12	JFCM, UTNOOR	Cr.No.253/2017 (Pending)	395, 398, 120(B), 188 IPC	JFCM, UTNOOR	Not Applicable
13	JFCM, UTNOOR	Cr.No.276/2017 (Pending)	147,148,307,120(B), 188 R/W 149 IPC	JFCM, UTNOOR	Not Applicable
14	JFCM, UTNOOR	Cr.No.272/2017 (Pending)	147,148,427,120(B), 188 R/W 149 IPC	JFCM, UTNOOR	Not Applicable
15	JFCM, UTNOOR	Cr.No.268/2017 (Pending)	447, 120(B),427, 435, 188 IPC	JFCM, UTNOOR	Not Applicable
16	JFCM, UTNOOR	Cr.No.265/2017 (Pending)	447,448, 307, 427, 120(B),188 IPC	JFCM, UTNOOR	Not Applicable
17	JFCM, UTNOOR	Cr.No.266/2017 (Pending)	448, 427, 120(b), 188	JFCM, UTNOOR	Not Applicable
18	JFCM, UTNOOR	Cr.No.270/2017 (Pending)	147,148,120(B),427, R/W 149 IPC	JFCM, UTNOOR	Not Applicable
19	JFCM, UTNOOR	Cr.No.271/2017 (Pending)	147,148,120(B),427, 188, R/W 149 IPC	JFCM, UTNOOR	Not Applicable
20	JFCM, UTNOOR	Cr.No.273/2017 (Pending)	147,148,120(B),427, 188, R/W 149 IPC	JFCM, UTNOOR	Not Applicable
21	JFCM, UTNOOR	Cr.No.275/2017 (Pending)	147,148,120(B),435, 188 IPC	JFCM, UTNOOR	Not Applicable
22	JFCM, UTNOOR	Cr.No.250/2017 (Pending)	457, 380, 307, 120(b), 188 IPC	JFCM, UTNOOR	Not Applicable
23	JFCM, UTNOOR	Cr.No.249/2017 (Pending)	147,448,120(B),427, 188 IPC	JFCM, UTNOOR	Not Applicable
24	JFCM, UTNOOR	Cr.No.251/2017 (Pending)	457, 380, 120(b), 435, 188 IPC	JFCM, UTNOOR	Not Applicable
25	JFCM, UTNOOR	Cr.No.252/2017 (Pending)	457, 380, 120(b), 427, 188 IPC	JFCM, UTNOOR	Not Applicable
26	JFCM, UTNOOR	Cr.No.113/2017 (Pending)	147,148,447,448,120 (B), 427, R/W 149 IPC	JFCM, UTNOOR	Not Applicable
27	JFCM, UTNOOR	Cr.No.267/2017 (Pending)	395, 398, 120(b), 188, 427 IPC	JFCM, UTNOOR	Not Applicable
28	JFCM, UTNOOR	Cr.No.246/2017 (Pending)	147,188,353,427,120 (B), 307,153(A) IPC	JFCM, UTNOOR	Not Applicable
29	JFCM, UTNOOR	Cr.No.274/2017 (Pending)	147,148, 435, 120(B), 427, 188 R/W 149 IPC	JFCM, UTNOOR	Not Applicable
30	JFCM, UTNOOR	Cr.No.264/2017 (Pending)	395, 398, 120(b), 188, 427 IPC	JFCM, UTNOOR	Not Applicable
31	JFCM, UTNOOR	Cr.No.263/2017 (Pending)	395, 398, 120(b), 188, 427 IPC	JFCM, UTNOOR	Not Applicable
32	JFCM, UTNOOR	Cr.No.262/2017 (Pending)	447, 427,307,120(b), 188 IPC	JFCM, UTNOOR	Not Applicable
33	JFCM, UTNOOR	Cr.No.46/2017 (Pending)	147,148, 435, 120(B), 427,395 R/W 149 IPC	JFCM, UTNOOR	Not Applicable
34	JFCM, UTNOOR	Cr.No.45/2017 (Pending)	147,148, 435, 120(B), 427, R/W 149 IPC	JFCM, UTNOOR	Not Applicable
35	JFCM, UTNOOR	Cr.No.44/2017 (Pending)	147,148, 120(B), 427, R/W 149 IPC	JFCM, UTNOOR	Not Applicable
36	JFCM, UTNOOR	Cr.No.43/2017 (Pending)	147,148, 448, 120(B), 427, R/W 149 IPC	JFCM, UTNOOR	Not Applicable
37	JFCM, UTNOOR	Cr.No.42/2017 (Pending)	147,148, 435, 120(B), R/W 149 IPC	JFCM, UTNOOR	Not Applicable
38	JFCM, UTNOOR	Cr.No.41/2017 (Pending)	147,148, 435, 120(B), 427, R/W 149 IPC	JFCM, UTNOOR	Not Applicable
39	JFCM, UTNOOR	Cr.No.40/2017 (Pending)	147,148, 435, 120(B), 427, R/W 149 IPC	JFCM, UTNOOR	Not Applicable
40	JFCM, UTNOOR	Cr.No.38/2017 (Pending)	147,148, 435, 120(B), 427, R/W 149 IPC	JFCM, UTNOOR	Not Applicable
41	JFCM, UTNOOR	Cr.No.39/2017 (Pending)	147,148, 435, 120(B), 427, R/W 149 IPC	JFCM, UTNOOR	Not Applicable
42	JFCM, Asifabad	Cr.No.51/2017 (Pending)	147,143,188,435,148 R/W 149 IPC	JFCM, Asifabad	Not Applicable
43	JFCM, Asifabad	Cr.No.179/2017 (Pending)	147,188,332,353, 427, 120(B), 307, 153(A),	JFCM, Asifabad	Not Applicable
44	JFCM, Asifabad	Cr.No.180/2017 (Pending)	Sec-3 of PD Act., 143,147,148,448, 427,	JFCM, Asifabad	Not Applicable
45	JFCM, Asifabad	Cr.No.50/2017 (Pending)	r/w-149 IPC 147,188 r/w 149 IPC	JFCM, Asifabad	Not Applicable

* In the case of election to council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

Note: (i) Details should be given separately for each case in separate rows.

(ii) The matter in newspaper should be in font size of at least 12.

ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలి

- కేంద్ర డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితేశ్ కుమార్
- ఢిల్లీ ప్రధాన కార్యాలయం నుంచి కలెక్టర్లు, ఎస్పీలతో వీసీ

హాజరైన కలెక్టర్, అధికారులు

నిర్మల్ టౌన్, ఏప్రిల్ 2 : పార్లమెంట్ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని కేంద్ర డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితేశ్ కుమార్ అధికారులను ఆదేశించారు. ఢిల్లీలోని కేంద్ర ఎన్నికల ప్రధాన కార్యాలయం నుంచి గురువారం అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎన్నికల నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఎన్నికల నిర్వహణలో లోటుపాట్లకు తావులేకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. జిల్లాల వారీగా ఎన్నికల ఏర్పాట్ల వివరాలపై సమీక్షించారు. ఈవీఎంల ర్యాండమైజేషన్, ఓటరు గుర్తింపు పత్రాల పంపిణీ, పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాల కల్పన, వెబ్ కాస్టింగ్, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, పోలీసు బందోబస్తు తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతీ రెండు గంటలకు తప్పకుండా కచ్చితమైన పోలింగ్ శాతపు వివరాలు పంపాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో వంద శాతం వెబ్ కాస్టింగ్ చేయాలన్నారు. పోలింగ్ విధుల్లో పాల్గొనే సిబ్బందికి శిక్షణ, అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. ఓటింగ్ శాతం పెంచేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందుకు స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అనంతరం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి నిర్మల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ మాట్లాడారు. జిల్లాలో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామని తెలిపారు. వంద శాతం పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేస్తున్నామని, ఎన్నికల సిబ్బందికి రెండో విడుత అవగాహన, శిక్షణ కార్యక్రమాలు ప్రారంభించామని చెప్పారు. అనంతరం ఎస్పీ జానకీ షర్మిల మాట్లాడుతూ.. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు పటిష్ట భద్రత కల్పిస్తున్నామన్నారు. 48 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించినట్లు, అదనపు పోలీస్ భద్రతను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, డీఆర్వో భుజంగ్ రావ్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడు బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం



మాట్లాడుతున్న విలాస్ గాదేవార్

భైంసా, మే 2 : భైంసా పట్టణంలోని ఎన్ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం ఉదయం 12 గంటలకు బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు పార్టీ ముథోల్ నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యుడు విలాస్ గాదేవార్ అన్నారు. ఈ సమావేశానికి ఆదిలాబాద్ బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు, మాజీ జోగు రామన్న, ఆదిలాబాద్ జడ్పీ చైర్మన్, ముథోల్ పార్లమెంట్ ఎన్నికల పరిశీలకులు జనార్ధన్ రాథోడ్ హాజరుకానున్నారని చెప్పారు. కార్యకర్తలు సకాలంలో హాజరవ్వాలని కోరారు. బీఆర్ఎస్ నాయకులు రావుల పోశెట్టి, సృజన్, రాష్ట్రపాల్, సచిన్ పాల్గొన్నారు.

ముథోల్‌లో..

ముథోల్, మే 2 : ముథోల్‌లోని బస్వగార్డెన్‌లో శుక్రవారం బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసినట్లు ముథోల్ ఇన్‌చార్జి లోలం శ్యాంసుందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు, మాజీ మంత్రి జోగు రామన్న హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. బాసర, ముథోల్ మండలాల కార్యకర్తలు హాజరై, విజయవంతం చేయాలని కోరారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

నేరడిగొండ, మే 2 : కుమారి గ్రామానికి చెందిన తులసీదాస్ తల్లి ఇటీవల మృతి చెందింది. బాధిత కుటుంబాన్ని బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ గురువారం పరామర్శించారు. మృతికి గల కారణాలను తెలుసుకున్నారు. అలాగే వెంకటాపూర్ కు చెందిన మాజీ సర్పంచ్ ఆడె కృష్ణ తల్లి మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించారు. బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. ఆయన వెంట ఎంపీపీ రాథోడ్ సజన్, వీడీసీ చైర్మన్ రవీందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మండల రమేశ్, మాజీ సర్పంచ్ రాజుయాదవ్, నాయకులు చంద్రశేఖర్‌యాదవ్, ప్రవీణ్, ప్రతాప్‌సింగ్, సద్దాం, కమలాకర్, బాబులాల్ ఉన్నారు.



బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్

5న గుంజాలలో ఓటరు అవగాహన

భీంపూర్, మే 2 : భీంపూర్ మండలం గుంజాల కొలాం గిరిజన ఆవాసంలో ఈ నెల 5న స్వీప్ కింద ఓటరు అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నారు. ఆదిలాబాద్ కలెక్టర్ హాజరుకానున్నారు. ఈ మేరకు అధికారులు గురువారం గుంజాలకు వెళ్లి, కార్యక్రమం గురించి వివరించారు. 5న గుస్సాడీ సాంస్కృతిక కార్యక్రమంతో తహసీల్ కార్యాలయం నుంచి రైతు వేదిక వరకు వెళ్లి, అక్కడ ఓటరు స్లిప్పుల పంపిణీ, ఓటు ఆవశ్యకత వివరించనున్నారు. కాగా, మండల కార్యాలయంలో కూడా అధికారులు సమావేశమై చర్చించారు. డీవైఎస్‌వో వెంకటేశ్వర్లు, తహసీల్దార్ నారాయణ రావు, ఎంపీడీవో గోపాలరెడ్డి తదితరులున్నారు.

గంజాయి మొక్కల పట్టివేత

గుడిహత్నూర్, మే 2 : గుడిహత్నూర్ మండలం మచ్చాపూర్ శివారులోని జొన్న చేనులో కొద్దగూడకు చెందిన నైతం కృష్ణ అంతర పంటగా సాగు చేస్తున్న గంజాయి మొక్కలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా గుడిహత్నూర్ పోలీస్‌స్టేషన్‌లో గురువారం ఉట్నూర్ డీఎస్పీ సీహెచ్ నాగేందర్ వివరాలు వెల్లడించారు. పక్కా సమాచారం మేరకు ఇచ్చోడ సీఐ భీమేశ్, ఎస్ఐ సయ్యద్ ఇమ్రాన్ తమ సిబ్బందితో వ్యవసాయ క్షేత్రాన్ని తనిఖీ చేశారు. అందులో 207 గంజాయి మొక్కలు పట్టుబడ్డాయి. వాటి విలువ సుమారు రూ.2,07,000 ఉంటుందని డీఎస్పీ వెల్లడించారు. గంజాయి సాగు చేస్తున్న నైతం కృష్ణపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

'పది'లో ప్రథమం అభినందనీయం

నిర్మల్ అర్బన్, మే 2 : పదోతరగతి ఫలితాల్లో నిర్మల్ జిల్లా ప్రథమ స్థానంలో నిలువడం అభినందనీయమని డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మహేంద్రచారి అన్నారు. ఈ సందర్భంగా గురువారం డీఈవో రవీందర్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వేణుగోపాల్, దత్తాద్రి, దళితా నంద్, చంద్రనాగకాంత్ తదితరులున్నారు.

కొనుగోలు కేంద్రం ప్రారంభం

తానూర్, మే 2 : మండల కేంద్రంలోని హంగిర్గా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో గురువారం హైబ్రిడ్ జొన్న కొనుగోలు కేంద్రాన్ని మండలాభివృద్ధి అధికారి మోహన్‌సింగ్ ప్రారంభించారు. ప్రభుత్వ మద్దతు ధర క్వింటాలుకు రూ.3,180 ప్రకటించినట్లు సొసైటీ కార్యదర్శి భూమయ్య తెలిపారు. ఏతమోలు సంఘవి, పవన్, సొసైటీ కార్యదర్శి భూమయ్య, హంగిర్గా సొసైటీ సిబ్బంది బండారే సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

జైనథ్, మే 2 : బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని వీడీసీ చైర్మన్ రాంరెడ్డి అన్నారు. మండలంలోని మేడిగూడ రోడ్ అంగన్‌వాడీ కేంద్రం-3లో గురువారం బాల్య వివాహాల గురించి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అంగన్‌వాడీ టీచర్ ఇప్ప కళావతి, ఆశ కార్యకర్త సుంకరి వెంకటమ్మ, గర్భిణులు, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

నేడు సీపీఎం సమావేశం

ఎదులాపురం, మే 2 : సీపీఎం పార్లమెంట్ స్థాయి కార్యకర్తల సమావేశాన్ని స్థానిక యాదవ సంఘ భవనంలో శుక్రవారం నిర్వహిస్తున్నట్లు సీపీఎం జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేశ్ తెలిపారు. పార్టీ రాష్ట్ర నాయకుడు జే వెంకటేశ్, కమిటీ సభ్యుడు తొడసం భీంరావ్, సీనియర్ నాయకుడు బండి దత్తాత్రి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పూసం సచిన్, జిల్లా సభ్యురాలు ఆర్ మంజుల, లింగాల చిన్నన్న ఉన్నారు.

మహిళా సాధికారత సాధించాలి

జైనథ్, మే 2 : మహిళలు మహిళా సాధికారత సాధించాలని ఐసీడీఎస్ పీడీ సభిత సూచించారు. మండలంలోని గూడ గ్రామంలో గురువారం కిషోర బాలికల సాధికారత కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. బాల్య వివాహాలు, బాల కార్మిక నిర్మూలన అరికట్టాలన్నారు. మహిళా సాధికారత జిల్లా కో-ఆర్డినేటర్ యశోద, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శృతి, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
గంజ్ భైంసా, శాఖ-20123, జిల్లా: నిర్మల్-504103

అనుబంధం-IV-A [రూల్ 8 (6) నిబంధన చూడండి]
స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(6) నిబంధనతో చదువబడే
సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్సియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల విక్రయానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/ఛార్జ్ చేసిన, సెక్యూర్డ్ క్రెడిటార్, **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** చీఫ్ మేనేజర్/అధీకృత అధికారిచే స్వాధీనం చేసుకోబడిన దిగువ వివరించిన స్థిరాస్తి, **03-06-2024**న **"ఎక్కడ ఎలా ఉన్నది అలా"** మరియు **"ఏది ఉంటే అది"** ప్రాతిపదికపై విక్రయించబడుతుందని సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు), హామీదారు(లు)కు ఇందుమూలంగా తెలియజేయడమైనది.

బయానా దాఖలుకు చివరి తేది మరియు సమయం: 02-06-2024న సా. 4.00 గం.ల వరకు
ఇ-వేలం తేది: 03-06-2024

రుణగ్రహీత(లు) పేరు: కె. యోగేష్ కమీషన్ ఏజెంట్
ప్రొప్రైటర్ 1: మంగేష్ తండ్రి లక్ష్మణ్ రావు కదం
ప్రొప్రైటర్ 2: లక్ష్మణ్ రావు కదం తండ్రి పోతాజీ

కె. యోగేష్ కమీషన్ ఏజెంట్	రిజర్వు ధర	బయానా
1. **డాక్యుమెంటు నం. 1908/2009 ప్రకారం శ్రీ లక్ష్మణ్ రావు కదం**కు చెందిన, మున్సిపాలిటీ భైంసా, జిల్లా: నిర్మల్ పరిధిలోని భైంసా వద్ద గల ఖాళీ ప్లాట్ నం. 43 & 45, సర్వే నం. 118/ఇ, విస్తీర్ణం 1800 చదరపు అడుగుల భూమి మొత్తం. **సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నం. 44 & 46, **దక్షిణం:** 20' వెడల్పు రోడ్డు, **తూర్పు:** ప్లాట్ నం. 47, **పశ్చిమం:** ప్లాట్ నం. 41. 2. మున్సిపల్ నం. 4-3-84/3/C1 & C2m గల శ్రీ అష్ట వినాయక కాంప్లెక్స్‌లోని షాప్ నం. C1 & C2. **డాక్యుమెంటు నం. 1265/2016 ప్రకారం శ్రీ మంగేష్‌కు చెందిన**, మున్సిపాలిటీ భైంసా, జిల్లా: నిర్మల్ పరిధిలోని ఘుబ్డీ గంజ్ భైంసా వద్ద గల, MPL నం. 4-3-84/2 & 4-3-84/3 గల, శ్రీ అష్ట వినాయక కాంప్లెక్స్‌గా పిలువబడే కాంప్లెక్స్‌లోని 266.66 చదరపు గజాల విస్తీర్ణపు మొత్తం భూమిలో 8.46 చదరపు గజాల విస్తీర్ణపు దామాషా అవిభాజ్య వాటా భూమితో 250.68 చదరపు అడుగుల ప్లింత్ ఏరియా. **సరిహద్దులు: ఉత్తరం:** ఉమ్మడి దోవ, **దక్షిణం:** ఇతరుల షాప్, **తూర్పు:** రోడ్డు, **పశ్చిమం:** షాప్ నం.C3	రూ. 32,40,000/-	రూ. 3,24,000/-
	బిడ్ పెంపుదల మొత్తం: రూ. 10,000/-	

MODT నం. 4316/2018 ప్రకారం సెక్యూర్డ్ క్రెడిటార్ **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గంజ్ భైంసా శాఖ-20123**కు తాకట్టు రుణభారం కల్పించిన/తనఖా పెట్టిన/ఛార్జ్ చేసిన, **30-03-2024 నాటికి** బకాయి మొత్తం **రూ. 59,74,565/- (యాభై తొమ్మిది లక్షల డెబ్భై నాలుగు వేల ఐదు వందల అరవై ఐదు రూపాయలు మాత్రమే)**తో **తేది: 07-09-2023**న NPA అయినట్టి మరియు సెక్యూర్డ్ క్రెడిటార్, **తేది: 28-03-2024**న **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** అధీకృత అధికారిచే నిర్మాణాత్మక స్వాధీనం చేసుకోబడిన దిగువ వివరించిన స్థిరాస్తి, **30-03-2024 నాటికి రూ. 59,74,565/- (యాభై తొమ్మిది లక్షల డెబ్భై నాలుగు వేల ఐదు వందల అరవై ఐదు రూపాయలు)** మరియు తదుపరి వడ్డీ, వ్యయాలు మొదలగువాటిని రాబట్టుకొనుట కొరకు **తేది: 04-05-2024 (ఉ. 11 గం. నుండి మ. 12 గం.) (అమ్మకం తేది తెలపండి) నాడు "ఎక్కడ ఎలా ఉన్నది అలా", "ఏది ఉంటే అది" మరియు "అక్కడ ఏమున్నదో అది" ప్రాతిపదికపై** విక్రయించబడు తుందని సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు), హామీదారు(లు)కు ఇందుమూలంగా తెలియజేయడమైనది.

(తెలిసిన తాకట్టు రుణభారాలు ఏవైనా వాటితో స్థిరాస్తి సంక్షిప్త వివరణ ఇవ్వండి) అమ్మకం యొక్క సవివర నియమ నిబంధనలు కొరకు, **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**, సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్ 1) **https://bankeauctions.com**లో ఏర్పాటు చేసిన లింక్ చూడగలరు.

బయానా చెల్లింపు చేసేందుకు బ్యాంక్ అకౌంట్: A/c: 37608216826, A/c పేరు: BR PARKING A/C WITH INB-20123 SBI, IFSC కోడ్: SBIN0020123

విక్రయించబడే స్థిర సెక్యూర్డ్ ఆస్తులు తనిఖీ చేయుటకు తేదీ మరియు సమయం మరియు కాగోరు బిడ్డర్లు ఆస్తులు మరియు వాటి నమూనా వివరాల గురించి తమకుతాము సంతృప్తి చెందవలెను. సంప్రదించు వ్యక్తి మరియు మొబైల్ నంబర్: తేది: 02-06-2024, సమయం: ఉ. 11.00 గం. నుండి మ. 2.00 గం., పేరు: రవి శంకర్ (చీఫ్ మేనేజర్) 9640604020, వికాస్ సంగటి (ఫీల్డ్ ఆఫీసర్) 9949335595

తేది: 02-05-2024
ప్రదేశం: భైంసా

సం/- (రవి శంకర్) అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి

- ఆదిలాబాద్ ఎమ్మెల్యే శంకర్

మహిళలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థి

జైనథ్, మే 2 : మోసపూరిత వాగ్దానాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్ అన్నారు. జైనథ్ మండల కేంద్రంలో గురువారం ఎంపీ అభ్యర్థి గోడం నగేశ్‌తో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ అధ్యక్షుడు మకట్కం రాందాస్, ఉపాధ్యక్షుడు ఎన్ ప్రతాప్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వడ్డాడి, జామిడి, పాలోడిల్లో..

తాంసి, మే 2 : వడ్డాడి, జామిడి, పాలోడి గ్రామాల్లో బీజేపీ ఎంపీ అభ్యర్థి నగేశ్‌కు మద్దతుగా జడ్పీటీసీ తాటిపల్లి రాజు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎంపీ ఎన్నికల్లో ప్రజలే బుద్ధిచెప్తారన్నారు. సంతోష్ రెడ్డి, ప్ర వీణ్ రెడ్డి, యువ మోర్చా అధ్యక్షుడు కిరణ్ పాల్గొన్నారు.

సాకెర, కౌట, కన్గుట్టలో..

బోథ్, మే 2 : మండలంలోని సాకెర, కౌట, కన్గుట్ట గ్రామాల్లో బీజేపీ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

నిర్మల్‌లో..

నిర్మల్ టౌన్, మే 2 : నిర్మల్ పట్టణంలోని వివిధ వార్డుల్లో బీజేపీ నేతలు ప్రచారం నిర్వహించారు. నాయకులు మెడిసెమ్మ రాజు, శ్రావణ్, నరేందర్, ప్రమోద్, హర్షవర్ధన్, శివకుమార్, సాయికుమార్, గణేశ్, రమేశ్ పాల్గొన్నారు.

చెక్‌పోస్టు సబ్ స్టేషన్ సందర్శన

భైంసా, మే 2 : భైంసా పట్టణంలోని ఆర్టీవో చెక్‌పోస్టు సబ్‌స్టేషన్‌ను గురువారం ట్రాన్స్‌కో అధికారులు సందర్శించారు. ట్రాన్స్‌కో డైరెక్టర్ మోహన్ రావు, డీఈఈ కేఎన్ గుత్తా, ఎంఆర్‌టీ శ్రీనివాస్, డీఈ ఆదిత్య ఉన్నారు.

జొన్న పంట దగ్ధం

తాంసి, మే 2 : తాంసి మండలం పొన్నారికి చెందిన రైతు గంగయ్య తన జొన్న పంటను కోసి ఉంచగా, గురువారం అగ్ని ప్రమాదంతో దగ్ధమైంది. పక్క చేనులో రైతు వ్యర్థాలకు పెట్టిన నిప్పు ఒక్కసారిగా వ్యాపించడంతో ఈ ప్రమాదం సంభవించింది. ఫైర్ సిబ్బందికి సమాచారం అందించడంతో వారు వచ్చి, మంటలను ఆర్పేశారు. ఏడెకరాల పంట (సుమారు 15 క్వింటాళ్లు) కాలి బూడిదైందని, సుమారు రూ.45 వేల నష్టం వాటిల్లిందని రైతు వాపోయాడు. ప్రభుత్వం తరపున ఆదుకోవాలని వేడుకున్నాడు. వారి వెంట బీఆర్ఎస్ నాయకులు వైస్ ఎంపీపీ ముచ్చ రేఖ ఉన్నారు.

మంటలు ఆర్పివేస్తున్న ఫైర్ సిబ్బంది, యువకులు

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16k to 18k, ఏజెంట్ కమీషన్ 6k. Ph: 9640258899, 9640468899

NT-311845-All

CHANGE OF NAME

By this deed I, The under signed **SAYNIYA TANZEE D/o. MOHAMMED AYUB M/o. SUFIYAUNNISA** (Old Name) R/o. H.No.3-5-1/20, Madina Colony, Bhainsa Vill, R/M: Bhainsa, Dist. Nirmal T.S have changed my name and my mother name to **SANIYA TANZEE D/o. MOHAMMED AYUB M/o. SUFIYA BEGUM** (New Name) for all future purpose.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677